ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సాధారణ పరిపాలన (అ.గో-.ఎఫ్) శాఖ- శ్రీ జే. సత్యనారాయణ, ఐ.పి.ఎస్. (విశ్రాంత), సభ్యుడు / విచారణల కమిషనరు గారి జీత భత్యముల నియమ నిబంధనలు - మంజూరు ఉత్తరువులు - జారీ చేయడమైనది .

సాధారణ పరిపాలన (అ.గో.-ఎఫ్) శాఖ

జి.ఓ.ఆర్‌టి.నెం.308 తేదీ : 12-02-2019

ఈ క్రింది వాటిని చదవండి:

1. జి.ఓ.ఎంఎస్.సంఖ్య:87, ఆర్ధిక (హెచ్.ఆర్.VI-టిఎఫ్ఆర్-Vఏ) శాఖ ,తేదీ : 01.06.2017
2. జి.ఓ.ఎంఎస్.సంఖ్య:48, ఆర్ధిక(హెచ్.ఆర్.V) శాఖ ,తేదీ: 23.04.2018
3. జి.ఓ.ఆర్‌టి. సంఖ్య:2161, సాధారణ పరిపాలన (అ.గో. – సి)శాఖ ,తేదీ: 08-10-2018

ఉత్తర్వులు :

పై 3వ నిర్దేశంలో ప్రభుత్వం శ్రీ జే. సత్యనారాయణ, ఐ.పి.ఎస్. (విశ్రాంత) గారిని సభ్యుడు / విచారణల కమిషనరు గా (2) సంవత్సరాల కాల వ్యవధికి గాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినది. వీరికి చెల్లించ వలసిన జీత భత్యములు పై 2వ నిర్దేశంలోని ప్రభుత్వ ఉత్తర్వులయందలి నియమ నిబంధనల ప్రకారం నిశ్చయింప బడుననీ సదరు ఉత్తర్వులలో పేర్కొన బడినది.

2) పర్యవసానముగా, శ్రీ జే. సత్యనారాయణ, ఐ.పి.ఎస్. (విశ్రాంత), సభ్యుడు / విచారణల కమిషనరు గారికి చెల్లించదగు జీత భత్యములు ఈ క్రింది విధముగా నిర్ధారించడమైనది:

1. వేతనము:

సభ్యుడు / విచారణల కమిషనరు పదవిలో నియమితులైన శ్రీ జే. సత్యనారాయణ, ఐ.పి.ఎస్. (విశ్రాంత) గారికి చెల్లించవలసిన జీత భత్యములు ఆర్ధిక (హెచ్.ఆర్.V) శాఖ వారు తేదీ 23.04.2018 గల జీ.ఓ.ఎంఎస్. సంఖ్య 48 లో జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారం (అంటే చివరిగా పొందిన వేతనంలో పించను తీసివేసి) సవరించిన జీతభత్యాలు చెల్లించడమవుతుంది.

2. కరువు భత్యము/ఇంటి అద్దె భత్యం/ నగర పరిహార కేటాయింపు భత్యము:

పై పాయింట్ (1) లో స్థిరీకరించిన వేతనం మీద పైన తెల్పిన భత్యాలను సభ్యుడు మరియు విచారణల కమిషనరు గారు పొందడానికి అర్హత కలిగివుంటారు.

3. పెన్షన్ పొందడానికి అనుమతి:

పై పాయింట్ (1) ప్రకారం సభ్యుడు మరియు విచారణల కమిషనరు గా నియమితులైన అధికారి పునఃఉపాధి కాలములో మంజూరు చేయబడిన వేతనంతోబాటుగా, పదవీ విరమణ సమయంలో మంజూరు చేయబడిన ఏ ఇతర ప్రయోజనాలనయినా పొందడానికి అర్హత కలిగిఉంటారు.

4. పించను మీద కరువు భత్యము పొందడానికి అనుమతిపై నిబంధన:

సభ్యుడు మరియు విచారణల కమిషనరుగా పునఃఉపాధి కాలంలో పింఛను మీద వచ్చే కరువు భత్యము పొందడానికి అర్హులుకారు.

5. పునఃనియామక కాలములో వేతన సవరణ జరిగినప్పుడు:

ఏవైనా వేతన సవరణ జరిగి, జీత భత్యములు పెంచబడినట్లయితే, అట్టి వేతన సవరణను పునఃఉపాధి కాలములో కూడా వర్తింపచేయబడును.

6. సెలవు:-

సభ్యుడు మరియు విచారణల కమిషనరు గారు జి.ఓ.ఎంఎస్.సంఖ్య:48, ఆర్ధిక (హెచ్.ఆర్.V) శాఖ ,తేదీ: 23.04.2018 లో నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం తమ పదవీకాలంలో సాధారణ సెలవులు, ఐచ్చిక సెలవులు, ఆర్జిత సెలవులు మరియు లీవ్ ఎన్క్యాష్మెంటును వినియోగించు కొనుటకు అర్హులు.

7. ప్రయాణ భత్యం / దినసరి భత్యం:-

నియమిత అధికారి ప్రయాణ భత్యాలను మరియు దినసరి భత్యాలను జి.ఓ.ఎంఎస్.సంఖ్య:48, ఆర్ధిక (హెచ్.ఆర్.V) శాఖ, తేదీ: 23.04.2018 లో నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం అనుమతించిన మొత్తానికి సమానముగా అర్హులవుతారు.

8. ఇతర సౌకర్యాలు:

(i) వాహనవసతి:-

01.06.2017 తేదీగల ఆర్ధిక (హెచ్.ఆర్.VI-టిఎఫ్ఆర్-Vఏ) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.87 లో నిర్దేశించిన షరతులకు లోబడి అద్దె వాహనాలు సమకూర్చుకోవడానికి అర్హులు.

(ii) టెలిఫోన్:

రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులకు / క్లాస్-1 అధికారులకు వర్తించే విధంగా ఒక ల్యాండ్ లైన్ టెలిఫోను కార్యాలయం మరియు నివాసం ఉపయోగానికి మరియు మొబైల్ కనెక్షన్లకు అర్హులు. (జి.ఓ.ఎంఎస్.సంఖ్య:48, ఆర్ధిక (హెచ్.ఆర్.V) శాఖ, తేదీ: 23.04.2018 లో నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం).

(iii) వ్యక్తిగత అసిస్టెంట్ / ఆఫీస్ సబ్-ఆర్డినేట్ వంటి వ్యక్తిగత సిబ్బంది ఏర్పాటు చేయబడతారు.(జి.ఓ.ఎంఎస్. సంఖ్య:48, ఆర్ధిక (హెచ్.ఆర్.V) శాఖ, తేదీ: 23.04.2018 లో నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం).

3) ఈ ఉత్తర్వులు ఆర్ధిక (హెచ్.ఆర్.3-పించను-I) శాఖ వారి యు.ఓ.సంఖ్య: ఎఫ్ఐఎన్ 01-హెచ్ఆర్0 ఎం.ఆర్.జి (పిఇఎం)/10/2018-ఎస్ ఓ (హెచ్ ఆర్ III) తేదీ: 22-01-2019 అనుమతి మేరకు జారీ చేయడ మైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారిచేయడమైనది.)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

శ్రీ జే. సత్యనారాయణ, ఐ.పి.ఎస్. (విశ్రాంత),
సభ్యుడు మరియు విచారణల కమిషనరు గారికి.

నకలు:

నిఘా కమిషనరు, ఆం.ప్ర. నిఘా కమిషను, ఆం.ప్ర. సచివాలయం ,వెలగపూడి వారికి.

సాధారణ పరిపాలన (విచారణల కమిషను-ఆర్) శాఖ, ఆం.ప్ర. సచివాలయం ,వెలగపూడి వారికి.

చెల్లింపులు మరియు ఖాతాల అధికారి ,ఆంధ్రప్రదేశ్ ,ఇబ్రహీంపట్నం ,విజయవాడ వారికి.

ఖజానా మరియు ఖాతాల శాఖ డైరెక్టరు ,ఆంధ్రప్రదేశ్ ,ఇబ్రహీంపట్నం ,విజయవాడ వారికి .

అకౌంటెంట్ జనరల్ (ఏ మరియు ఇ) ,ఆంధ్రప్రదేశ్ ,హైదరాబాదు వారికి.

సంబంధిత డ్రాయింగ్ మరియు బట్వాడా అధికారి, సాధారణ పరిపాలన శాఖ, ఆం.ప్ర. సచివాలయం , వెలగపూడి వారికి.

సాధారణ పరిపాలన (క్లెయిమ్స్) శాఖ, ఆం.ప్ర. సచివాలయం ,వెలగపూడి వారికి.

ఆర్థిక (హెచ్.ఆర్.3-పింఛను-I) శాఖ ,ఆంధ్రప్రదేశ్ సచివాలయం ,వెలగపూడి వారికి.

ప్రభుత్వ కార్యదర్శి (పొల్) వారి ఆంతరంగిక కార్యదర్శి వారికి.

ఎస్.ఎఫ్/ఎస్.సి.

// ఉత్తర్వుల మేరకు జారీచేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి.)